# నిత్యవిభూతి

- ✓ శుద్ధసత్త్వము, ధర్మభూత జ్ఞానము, జీవ, ఈశ్వర – అజడములు
- ✓ స్వయముగా ప్రకాశించునవి – అజడములు.
- ✓ నిత్యవిభూతి – రజస్సు తమస్సు లేని – శుద్ధసత్త్వము
- ✓ ధర్మభూతజ్ఞానము/నిత్యవిభూతి - పరులకు మాత్రమే భాసించునది – పరాక్కు
- ✓ నిత్యవిభూతి అచేతనము, స్వయంప్రకాశము
- ✓ భగవంతుని వ్యూహములు, అర్చాదిరూపములు అప్రాకృతములే
- ✓ ఈశ్వరుని నిత్యుల శరీరములు భగవంతుని నిత్యఇచ్ఛాసిద్ధములు
- ✓ భగవంతుని శరీరధారణము తనకు శేషభూతులగు నిత్యులును ముక్తులును ఆనందింపచేయుటకు, ముముక్షువులగువారికి ఉపాస్యుడగుటకును

## నిత్యవిభూతి

**ఆనందము**

(ఆనందమును కలిగించునదికావున)

**పంచోపనిషదాత్మకము**

(పంచోపనిషన్మంత్రములచే ప్రతిపాద్యమగునది కావున)

**పంచశక్తిమయము**

(అప్రాకృతమగు పంచశక్తులుకలది)

- ✓ పరమేష్ఠిశక్తి
- ✓ పురుషశక్తి
- ✓ విశ్వశక్తి
- ✓ నివృత్తిశక్తి
- ✓ సర్వశక్తి

- ✓ భగవంతుని కళ్యాణగుణములు ఔజల్యము, సౌందర్యము, మంచివాసన, సౌకుమార్యము, లావణ్యము, యౌవనము,మార్దవము,ఆర్జవము
- ✓ ఈ గుణములు నిత్యములు, నిరతిశయములు,నిరవద్యములు
- ✓ భగవంతుని శరీరధారణ – తన సంకల్పముచే అగును
- ✓ భగావచ్ఛరీరము వ్యాపకము.
- ✓ ముక్తుని శరీరము కర్మకృతము కాదు. ఈ శరీరము దేనికి కార్యముకాదు, కారణముకాదు. దీనికి అప్రాకృత పదార్థమువలే వేరొక తత్త్వమని వ్యవహారమున లేదు
- ✓ ఇట్లనుటచే నిత్యవిభూతిలో శరీరాదులు లేవు అను మతము నిరస్తమయ్యేను. ప్రకృతిలో ఒకభాగము అను వాదము నిరస్తమే

## నిత్యవిభూతి – ఈశ్వరుని సంకల్పము

**భోగ్యము**

- ✓ శబ్దాదివిషయరూప భోగ్యము
- ✓ ఈశ్వరశరీరాదికము

**భోగోపకరణము**

- ✓ శరీరేంద్రియరూప భోగోపకరణము
- ✓ చందనకుసుమాది వస్త్రభూషణాదులు

**భోగస్థానము**

- ✓ గోపుర, మండపము, ప్రాకారములు, భోగస్థానములు

## భగవంతుని దివ్యమంగళ విగ్రహము

| | |
|---|---|
| పురుషుడు(జీవుడు) | కౌస్తుభము |
| ప్రకృతి | శ్రీవత్సము |
| మహత్తు (తత్వమును బుద్ధిఅనియు) | గద |
| ఇంద్రియకారణమగు సాత్వికహంకారము | శంఖము |
| భూతాదియగు తామసాహంకారము | శార్ఙ్గము |
| జ్ఞానము | ఖడ్గము |
| అజ్ఞానము | ఒర |
| మనస్సు | చక్రము |
| జ్ఞానేంద్రియములు, కర్మేంద్రియములు | బాణములు |
| పంచతంన్మాత్రములు, పంచభూతములు | వనమాల |

## నిత్యవిభూతి –ఇతర వ్యవహరింపబడిన శబ్దములు

| | | | | |
|---|---|---|---|---|
| వైకుంఠము | త్రిపాద్విభూతి | పరమపదము | పరమవ్యోమము | పరమాకాశము |
| అప్రాకృతలోకము | ఆనందలోకము | అయోధ్య | అమృతము | నాకము |

## నిత్యవిభూతి

- ✓ ఊర్ధ్వభాగము అనంతము
- ✓ అధోభాగము పరిఛిన్నము
- ✓ ఆమోదము,ప్రమోదము,సంమొదము,వైకుంఠము అను నాలుగు విధములును అనంతమును అయియుండును

## నిత్యవిభూతి వివరణము

- ✓ **వైకుంఠ నగరము** - 12 ఆవరణముతో కూడిన అనేకములగుగోపురములతోను, అనేక ప్రాకారములతోను గుడియున్నది
- ✓ ఆనందము - పేరుగల దివ్యాలయము
- ✓ మహామణిమండపము(సభ) – రత్నమయములగు అనేకసహస్రసంఖ్యాకములగు స్తంభముతోకూడిన సభాభవనము
- ✓ అనంతుడు – వేయిపడగలయందలి మణికాంతులతో విరాజిల్లు అనంతుని దివ్యశరీరము
- ✓ సింహాసనము- ధర్మాదిరూపమగు సింహాసనము
- ✓ దానిపై చామరములు వీచుచున్న విమలాదులు
- ✓ అష్టదళపద్మము
- ✓ దానిపై ప్రకృష్టవిజ్ఞానస్థానమగు శేషుడు
- ✓ దానిపై అగోచరాద్భుతరూపముగల శ్రీమన్నారాయణుడు